
-కోరం రాజబాబు

# అతనేంటో..?



**నువ్విలాగే ఉంటావా? ఎప్పుడూ ఈ ప్రపంచంలో సంబంధం లేనట్లే నాతో కూడానా! నువ్వెప్పుడు మాట్లాడతావా అని పొద్దుట్నుంచి ఎదురు చూస్తున్నాను తెలుసా అంది మధు.**

అతను ఏవో కాగితాలు ముందేసుకుని పని చేసుకుంటున్నాడు.

నువ్వెందుకు మాట్లాడతావ్?

నా విజయాలు చూసి లోలోపల రగిలిపోతూ ఉంటావ్. నా పట్ల నీకు అసూయ ఉంది. నీకన్నా నాకు బాగా చదువుందని, అందరూ నన్ను పొగుడుతున్నారని నీకు అసూయ. అందుకే నాలా విజయాలను అందుకోలేక పోతున్నావ్. కనీసం భర్తగా నా ఆనందంలో పాలు పంచుకోలేక పోతున్నావ్. అవునా! అతనికి ఎదురుగా కూర్చుని అడిగింది.

మధూ... నువ్వెందుకిలా మాట్లాడుతున్నావో నాకు తెలుసు. రాత్రి నీకు జరిగిన అభినందన సభ బాగా జరిగిందని విన్నాను. నిన్నందరూ పొగడ్తలతో ముంచెత్తారట. అదీ విన్నాను చాలా క్యాజువల్‌గా అన్నాడు మాధవ్.

పేపర్‌లో చాలా పెద్ద ఐటమ్ కూడా వచ్చింది.

నేను ఉదయాన్నే చూసాలే.

మరెందుకు మెచ్చుకోలేదు! మీకు అభినందించాలనిపించలేదా? కోపంగా అడిగింది.

మధూ... ఏముందందులో? నువ్వు లాస్ ఏంజిల్స్ వెళ్ళి ఏవో పేపర్స్ ప్రెజెంట్ చేశావ్. నువ్వొచ్చాక నిన్నంతా అభినందించారు. నువ్వు చేయాలనుకున్న పని నువ్వు చేశావు. వాళ్ళంతా నిన్నభినందించారు. దానికి నేనేం చేయాలి? మాధవ్ లేచి కిచెన్‌లోకి వెళ్తూ ప్రశ్నించాడు.

కాసేపటికి మధు విసురుగా లేవబోతూంటే... ఆగాగు... అంటూ వేడివేడి కాఫీకప్పు చేతికందించాడు.

ఇది కాదు నేను కోరుకున్నది అంటూ హాలులోకొచ్చి కూర్చుంది. అర్థంకాని మాధవ్ మనస్తత్వాన్ని ఎలా ఊహించుకోవాలో తెలీలేదామెకు. ఏంటతను? దేన్నీ సీరియస్‌గా తీసుకోడు. అలాగని ఎప్పుడూ కోపాన్నీ ప్రదర్శించడు. విచిత్రమేమంటే నా నీడ్స్ పట్ల అతనికి చాలా ఇంట్రస్ట్. అన్నీ నా కోసమే చేస్తున్నట్లు కనిపిస్తాడు. నా అభిప్రాయాలతో మాత్రం కలవడు. అతన్నేమనుకోవాలి? ఎంతోమంది నా ఎఫిషియెన్సీని పొగిడారు. లెక్కలేనన్ని టెలిగ్రామ్‌లు పంపించారు. కనీసం స్పందించడేంటి? దుఃఖం పొంగుకొచ్చిందామెలో.

పైగా టెలిగ్రాములన్నీ అతనే చదివి వినిపిస్తాడు. అప్పుడు కూడా ఒక్క మాటా మాట్లాడలేదు. అస్సలు నేనంటే ఏ ఫీలింగ్స్ అతనిలో ఉన్నాయో? కన్‌ఫ్యూజన్ ఆమెలో.

మాటల మధ్య అప్పుడప్పుడూ అతని ఆలోచనలు కొంచెం కొంచెం బహిర్గతమవుతాయి. పదిమందిలో కలవడం ఎలర్జీ అంటాడు. వొంటరిగా ఆలోచించుకుంటూ అందులోనే ఆనందం ఉందంటాడు. అలా చేయడంవల్ల ఎదుటి వాళ్లకి ఇబ్బంది ఉండదంటాడు. తనకది బాగుండే బాగుండొచ్చు. నా గురించెందుకు ఆలోచించడు.

ఏదో ఇన్‌ఫీరియారిటీకి లోనయ్యాడా అనిపిస్తుంది చూస్తుంటే.

అతనొక కాలేజీ లెక్చరర్. కాలేజీ అయ్యాక ఎక్కువ సమయం ఇంటి దగ్గరే గడుపుతాడు. నా కెరీర్ ప్రొజెక్షన్ వల్ల అతనేమన్నా ఇబ్బంది పడుతున్నాడా? మగాడిగా సాధించలేనిది స్త్రీగా తను సాధిస్తున్నందుకు అసూయ పడుతున్నాడా? ఏమీ తెలియని మానసిక స్థితిలో ఆలోచిస్తోందామె.

ఓ రోజు తనే అతనితో పోట్లాట పెట్టుకుంది. నీ స్వభావం ఏమీ బాగాలేదు మాధవ్. నీ ఆలోచనలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయి. పూర్తి ఇంట్రావర్ట్‌గా మాట్లాడుతున్నావ్. మనిషిగా నీకంటూ గుర్తింపు ఉండాలన్పించడం లేదా? నీకలా అన్పించకపోతే నా ఆలోచనల్లోనయినా భాగస్వామిగా ఉండొచ్చు కదా! నాకు సహకరించడం నీకేమన్నా చిన్నతనంగా ఉందా? ఉక్రోషంగా అడిగేసింది.

అప్పుడూ అతను పెదవి విప్పలేదు.

మధూ... అన్నాడు కాసేపటికి.

ఏంటి అన్నట్టు చూసిందామె.

ఈ ఆర్ట్ చూడు. ఇంటర్నేషనల్ కాంపిటీషన్‌లో ఫస్ట్ ప్రైజు వచ్చింది దీనికి అంటూ ఓ మ్యాగజైన్ ఆమె ముందుంచాడు మాధవ్.

నేను మాట్లాడుతున్నదేంటి? నువ్వు చెబుతున్న దేంటి? నా ఫీలింగ్స్‌కు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా ఎక్కడికక్కడ కట్ చేస్తూ నన్ను హర్ట్ చేస్తున్నావ్. ఏంటి దంతా? అంది కళ్ళలో అసహనాన్ని నింపుకుని.

అది సరే గాని... ఏదో అనబోతుంటే-

వద్దు! నువ్వేమీ చెప్పవద్దు. నువ్వొట్టి మూర్ఖుడివి. నా ఆనందాన్ని పంచుకోలేని నువ్వు నా భర్తవని చెప్పుకోవ డమే ఏదోలా ఉంది. ఛ!! విసుగ్గా అతని దగ్గర నుండి వెళ్ళిపోయింది.

ఆ రోజు నుండి మాధవ్‌తో మాట్లాడటం మానేసిం దామె. అతను పలకరించినా సరే ఆమె మౌనంగా ఉంది. కోపం వస్తే ప్రేమతో దాన్ని కరిగించుకోవచ్చు. వ్యక్తిత్వం పట్ల చికాకు పుడితే ఏం చేయాలి? గుండె మంటను కళ్ళ లోనే బంధించి మనసుకు సర్ది చెప్పుకుంది.

కొన్నిరోజుల తర్వాత మాధవ్ వైజాగ్ వెళ్ళాడు. ఎగ్జామి నేషన్ పేపర్స్ వాల్యుయేషన్ కొరకు అతను వెళ్ళినపుడు కూఢా ఆమె ఏమీ మాట్లాడలేదు.

మధూ... నేను వెళుతున్నాను. మరో ఇరవై రోజుల తర్వాత వస్తాను. కనీసం ఇప్పుడన్నా మాట్లాడు. నువ్వు మాట్లాడితే బాగుంటుంది దగ్గరగా వచ్చి ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడు.

ఆమె కళ్ళలో ఏ భావాలూ పలకలేదు.

అతను నిరాశగా వెళ్ళిపోయాడు.

మాధవ్ వైజాగ్ వెళ్ళాక తన పనులపై దృష్టి పెట్టిం దామె. నాలుగు రోజులు గడిచేసరికి ఏదో ఒంటరితనం. ఇది వరకు చాలాసార్లు అతను వెళ్ళినా ఈసారెందుకో మనసును స్థిరంగా ఉంచుకోలేక పోతోందామె. అతను రోజూ ఫోన్ చేస్తున్నాడు. మాధవ్ గుర్తొస్తున్నా అతని నిర్లక్ష్యం మాత్రం క్షణక్షణం గుర్తొస్తుందామెకు. మాధవ్ లేకపోవటం ఆమెకేమీ ఇబ్బంది అన్పించకపోయినా ఏదో తెలియని అనీజీనెస్ మనసంతా ఆక్రమించేయడం ఆమెకు తెలుస్తూనే ఉంది.

ఏంటిదంతా?

మాధవ్‌పై తనకు ప్రేమ ఉందా అస్సలు! ఎప్పుడూ తన గురించే ఆలోచించుకోవడం స్వార్థం అవుతుందా? ఎందుకో ఆమె ఆలోచనలు ఆ దిశగా మళ్ళుతున్నాయి.

నిద్రపట్టక లాన్‌లోకొచ్చి కూర్చుంది.

సరిగ్గా అప్పుడే ఫోన్ రింగయ్యింది.

మధూ... ఎలా ఉన్నావ్? ఏంటోరా నిన్ను వదిలి ఉండటం చాలా ఇబ్బందిగా ఉంది. ఈ రోజెందుకో బాగా గుర్తొచ్చావు. ఐలవ్ యూ మధూ... అన్నట్టు నీకో ఉత్తరం రాశాను. రేపటికల్లా నీకందుతుంది. బై! ఫోన్ క్రెడిల్ చేశాడు మాధవ్.

మధుకి ఆ రాత్రి నిద్ర రాలేదు. ఎప్పుడు తెల్లారుతుందా అని ఎదురుచూసింది. ఏం రాసుంటాడు? ఆలోచనలు తెగకుండానే తెల్లారిపోయింది.

ఆ రోజామె ఎక్కడికీ వెళ్లలేదు. చాలా పనులున్నా సరే వాటిని వదిలేసింది. మాధవ్ చెప్పినట్లే మధ్యాహ్నానికి లెటర్ వచ్చింది. ఆతృతగా విప్పిందామె.

డియర్ మధూ...

నేనంటే నీకు చాలా కోపం కదూ! నీకు కోపం రావడం సహజమే. లోకమంతా నిన్నభినందిస్తుంటే నేను ఏదీ పట్ట నట్టుండేవాడిని కదూ... అప్పుడింకా కోపం, కసి వచ్చే ఉంటాయి. ఆ సమయంలో నా మీద నీకెన్నో అభిప్రా యాలు ఏర్పడి ఉంటాయి. అప్పుడప్పుడూ నా ప్రవర్తన పట్ల నీ గుండె రగిలే ఉంటుంది. నన్నేం చేయమంటావ్ చెప్పు.

నా మనస్తత్వం నిండా సగటు ఆలోచనలే. నాది చాలా చిన్న ప్రపంచం. అందులో నాకెన్నో ఆశలు, కోరికలూ ఉన్నాయి. వాటిని నేను వదలుకోలేను. నిజానికి నా ప్రపం చమేంటో తెలుసా? నువ్వే!

పదిమందీ నిన్ను మెచ్చుకున్నప్పుడు నీకు దొరికే తృప్తి



నీ ప్రేమను పొందడం కన్నా మరేదో గొప్ప అనుభూతి జీవితంలో ఉందనుకున్నాను. నీ ప్రేమను తేలిగ్గా తీసుకున్నాను. నన్ను క్షమించు...

ఎలాంటిదో నిన్ను ప్రేమగా పిలుస్తూ, నీ గురించి ఆలోచి స్తున్నప్పుడు నాకు కలిగే తృప్తి కూడా అలాంటిదే. ఈ ప్రపంచాన్ని, అందులో ఉండే ఆకర్షణల్ని నువ్వెంతగా ప్రేమిస్తావో నిన్ను నేను అంతకన్నా ఎక్కువగా ప్రేమి స్తాను. మధూ... అని నిన్ను పిలవడం నాకెంత తృప్తి నిస్తుందో తెలుసా?

నాకు నువ్వు కావాలి మధు. నీ ప్రపంచంతో నాకు పనేంటి చెప్పు. నువ్వు అభిమానించే జీవితం వేరు. అందులో స్వార్థం, ఆకర్షణ, ఉల్లాసం, ఉత్తేజం కన్పిస్తాయి. నేను ఎంచుకున్న జీవితంలో ప్రేమ, అనురాగం, తృప్తి ఉంటాయి.

ఇప్పుడన్నా నా మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటావని ఆశిస్తున్నాను. మధూ... నేను లేని ఈ ప్రపంచంలో నువ్వు బ్రతక గలవేమో కాని నువ్వు లేని ఈ జీవితంలో మాత్రం నేనుండలేను.

ఏయ్... ఏంటలా ఫీలింగ్స్ మార్చుకుంటావ్! వీడొట్టి సెంటిమెంటల్ ఫూల్ అనుకుంటున్నావు కదూ! నిన్ను చూడాలని ఉంది మధూ. మరొక్కరోజు కూడా నేనిక్కడ ఉండలేను. నీ కోసం కొన్ని ఎక్స్‌ట్రా అవర్స్ పనిచేశాను. అందుకే రేపే వచ్చేస్తున్నా. బై!!

-నీ మాధవ్

మధు మనసంతా బ్లాంక్ అయిపోయింది. ఎటో చూస్తూ, దేన్నో గమనిస్తూ చాలాసేపు ఉండిపోయింది. అప్పటికే ఆమె కళ్లు ఎరుపెక్కిపోయాయి. దుఃఖం గుండెల్ని తాకింది. ఏంటి తను? ఏం సాధించాలని ఆశ పడింది? అస్సలెందుకీ తాపత్రయం? ఆలోచించింది.

అప్పుడు పుట్టింది తన మీద తనకే అసహ్యం. ఏదో సాధించానన్న అహంకారంతో, పొగరుతో అతన్ని తన దారికి తెచ్చుకోవాలనుకుంది. అందరిలోనూ అతన్ని ఒక్క డిగానే చూసింది. ఏ ప్రత్యేకతా లేని వ్యక్తిగా అతన్ని నిందించింది.

అతని దగ్గరేముందని? ఈ మాట చాలాసార్లు అనుకుం దామె. నీలాంటి ఒక సాధారణ వ్యక్తితో జీవితం బోర్‌గా ఉందని అతని ముఖం మీద కొట్టినట్టే చెప్పింది. అయినా సరే అతనెప్పుడూ టెంపర్‌మెంట్‌ను కోల్పోలేదు. తన మనస్తత్వానికి స్వేచ్ఛ నిచ్చాడు. ఎన్ని మాటలన్నా అతను మాత్రం స్వచ్ఛంగానే ఉండిపోయాడు. అన్నింటికీ మించి తనే ప్రపంచమన్నాడు. ఓ గొప్ప మనసుకు అతడు అధి పతి అయితే తను మాత్రం మనసులేని వ్యక్తిగా అహాన్ని అలంకారం చేసుకుని బ్రతికేసింది. ఆలోచించే కొద్దీ ఏడుపు తన్నుకొస్తోందామెకు.

మాధవ్... నాదే పొరపాటు. నీ ప్రేమను పొందడం కన్నా మరేదో గొప్ప అనుభూతి జీవితంలో ఉందనుకు న్నాను. నీ ప్రేమను తేలిగ్గా తీసుకున్నాను. నన్ను క్షమించు... ఆగని దుఃఖం ఆమె గొంతును పూడ్చేసింది.

ఎప్పటికోగాని మనసు కుదుట పడలేదామెకు. కళ్ల నిండా మాధవ్ రూపాన్ని, మనసు నిండా అతని ఆలోచ నల్ని నింపుకుంది. ఆశల గుండె చప్పుళ్లు ఏవేవో ఊసులు చెబుతుంటే... అతని కోసం...

జడివానలా ఎదురుచూస్తోంది.

ప్రేమనంతా కుమ్మరించాలని!!

★

